క్లుప్తంగా

శ్రీనివాసాచారికి డాక్టరేట్



నకిరేకల్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లోజు శ్రీనివాసాచారికి ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖాధిపతి ప్రొఫెసర్ బి.విజయ పర్యవేక్షణలో అరుంధతీరాయ్, అమితవ్ ఘోష్‌ల ఉద్యశీల రచనలు–ఒక అధ్యయనం అనే అంశంపై సమర్పించిన గ్రంథానికి శ్రీనివాచారి డాక్టరేట్ పొందారు.

పోలీసులకు ఫిర్యాదు

మునుగోడు: ప్రభుత్వ హయాంలో పలు అభివృద్ధి పనుల కోసం అప్పటి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం బీఆర్ఎస్ నాయకులు మునుగోడు ఎస్‌ఐ ఇరుగు రవికి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ మందుల సత్యం, నాయకులు ఐతగోని శేఖర్, ఎల్లంకి యాదగిరి, పోలగోని సైదులు గౌడ్, మారగోని అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

చెక్ డ్యామ్ వద్ద నిరసన

మునుగోడు: మండలంలోని కిష్టాపురం–ఇప్పర్తి గ్రామాల మధ్య పెద్ద వాగుపై నిర్మిస్తున్న చెక్ డ్యామ్ వద్ద ఇప్పర్తి గ్రామ ప్రజలు గురువారం నిరసన వ్యక్తం చేశారు. చెక్ డ్యామ్ అతి తక్కువ ఎత్తులో నిర్మించడంతో అందులో నీరు నిల్వ ఉండకుండా కిందకు పోతున్నాయని ఆరోపించారు. చెక్ డ్యామ్ నిర్మించినా ప్రయోజనం లేకుండా పోతుందని, అధికారులు చొరవ తీసుకుని చెక్ డ్యాం ఎత్తు పెంచి నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్ పుల్కరం సైదులు, ఈరటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమం ఆగదు

నాంపల్లి: అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్తున్న వారిని అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అరెస్టయినవారిలో అంగన్‌వాడీ టీచర్లు నాంపల్లి ఇందిర, నేర్లకంటి సత్తమ్మ ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

నల్లగొండ: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్‌యూటీఎఫ్ కృషి చేస్తుందని సంఘ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పిడి మల్లయ్య అన్నారు. గురువారం టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖను ఎన్నిక మావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ మండల శాఖ అధ్యక్షుడిగా అప్పాజీపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వడ్లకొండ సోమనర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా గొల్లగూడ పార్క్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ముదుసు శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా బొమ్ము కృష్ణ ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. అనంతరం కార్యక్రమంలో నిమ్మనగోటి జనార్దన్, తరాల పరమేశ్ యాదవ్ , నంద్యాల మోహన్ రెడ్డి, జానయ్య పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ చేసిన స్థలం వద్ద బోర్డు ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్..

నార్కట్‌పల్లి: గ్రామపంచాయతీ ఆదాయానికి గండి అనే శీర్షికన ఈ నెల 19వ తేదీన సాక్షి దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. కొబ్బరికాయల టెండర్ విషయంలో ఎల్లారెడ్డి గూడెం గ్రామపంచాయతీ పేరున ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసుకుని నేటికీ ఆ స్థలాన్ని గ్రామపంచాయతీ ఆధీనంలోకి తీసుకోరేందా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని కథనం ప్రచురితమైంది. స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకన్న గురువారం స్థలానికి హద్దులు ఏర్పాటు చేసి బోర్డు పాతారు.

గర్భిణులకు వైద్య శిబిరం

తిప్పర్తి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ ద్వారా గురువారం గర్భిణులకు స్త్రీ వైద్య నిపుణురాలు డా.రమ్య ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 70మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి డా.మమత తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ వరకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాల తయారీలో నాణ్యత పాటించాలి

నల్లగొండ : వీధి వ్యాపారులు ఆహార పదార్థాలు నాణ్యతతో తయారు చేయాలని మెప్మా పీడీ శ్రీనివాస్ అన్నారు. గురువారం నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆహార పదార్థాల తయారీ వీధి వ్యాపారులకు లోక్ కళ్యాణ్ మేళాలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకసారి వినియోగించిన నూనె మరలా వాడరాదని స్పష్టం చేశారు. ఒకసారి వాడిన నూనె పలుసార్లు వినియోగిస్తే విషతుల్యం అవుతుందని తెలిపారు. తోపుడు బండ్ల వద్ద చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, ట్రైనర్ శంకర్ నారాయణ, టీఎంసీ శ్రీనివాస్, సీఓలు జ్యోతి, నర్సింహ, అనిల్, రాజు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నల్లగొండ : పట్టణ ప్రజలు స్వచ్ఛత పాటించి తమ ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీలగిరి మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అన్నారు. స్వచ్ఛతా హి సేవలో భాగంగా ‘ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాథ్’ కార్యక్రమంలో భాగంగా గురువారం నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కాలేజీ మైదానంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ఆఫీసర్లు చెత్తాచెదారం ఊడ్చి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త, ఇతర వస్తువులను ఎక్కడపడితే అక్కడ వేయరాదని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గడ్డం శ్రీనివాస్, ప్రదీప్‌రెడ్డి, వార్డు ఆఫీసర్లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూలో ఎన్‌సీసీ కేడెట్ల స్వచ్ఛభారత్

ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాత్ పిలుపులో భాగంగా గురువారం నల్లగొండలోని ఎంజీ యూనివర్సిటీలో ఎన్‌సీసీ కేడెట్లు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. యూనివర్సిటీ పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాల పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ 31 వ బెటాలియన్ అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ ఉద్యోగుల ఆధ్వర్యంలో..

నల్లగొండ: స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఎఫ్‌సీఐ ఉద్యోగులు గురువారం నల్లగొండలో ర్యాలీ చేశారు. అనంతరం ఉద్యోగులు ఒక రోజు–ఒక గంట–ఒకేసారి ప్రత్యేక శుభ్రతా కార్యక్రమాన్ని రైల్వే పార్కులో నిర్వహించారు. సంస్థ సీనియర్ అధికారి బిల్ల శ్రీనివాసరావు, ఆదిమల్ల శంకర్, కాశిరెడ్డి, సుమిత్, సంధ్య, సరిత, అజయ్, గోపి, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.



నల్లగొండ : ఎన్జీ కాలేజీలో ఊడ్చుతున్న మున్సిపల్ ఉద్యోగులు



నల్లగొండ : ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ ఉద్యోగులు

పార్కులను అందుబాటులోకి తెస్తాం

చండూరు : మున్సిపాలిటీలోని పార్కులను ప్రజలకు అందుబాటులో తెస్తామని మున్సిపల్ కమిషనర్ మల్లేషం అన్నారు. చండూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతా హి సేవ–2025 లో భాగంగా ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సత్ అనే కార్యక్రమాన్ని స్థానిక నేతాజీ పార్కులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అరుణకుమారి, వార్డ్ ఆఫీసర్స్ సాయి భరద్వాజ్, సాయిరాం, ఈఈ అరవింద్‌రెడ్డి, టీఎంసీ సరిత, మెప్మా సిబ్బంది, బిల్ కలెక్టర్లు, శానిటేషన్ సిబ్బంది పాల్గొని చెత్తను శుభ్రం చేశారు.



చండూరు : పార్కును శుభ్రం చేస్తున్న మున్సిపల్ కమిషనర్, సిబ్బంది

అప్పులు కడుతూ హామీలు అమలు చేస్తున్నాం

- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో చేసిన లక్షల కోట్ల రూపాయల అప్పులను చెల్లిస్తూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించడంతోపాటు గ్రామాల్లో చేయాల్సిన పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేయడం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం అనుకున్న స్థాయిలో పరిపాలన కొనసాగించలేక పోతోందన్నారు. ఈ విషయాన్ని నాయకులు ప్రజలకు వివరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు సౌకర్యం నూతన రేషన్ కార్డుల పంపిణీని విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు కాంగ్రెస్ పరిపాలనపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం పెట్టిన నిబంధనలు ఇబ్బందిగా ఉన్నాయని, వాటిని సడలించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

రైతుల కన్నుల్లో ఆనందం చూడడమే లక్ష్యం

- నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి: రైతుల కన్నుల్లో ఆనందం చూడడం, వారిని రాజులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం నార్కట్‌పల్లి చెరువు వద్ద గంగమ్మకు ఎమ్మెల్యే వీరేశం పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం సాగునీరు అందించక పోవడంతో ఈ ప్రాంతమంతా ఎడారిగా మారిందన్నారు. నార్కట్‌పల్లి ప్రాంతానికి సాగునీరు అందిస్తామని ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, పుల్లెంల అచ్చాలు, జేరిపోతుల భరత్, నేతగాని కృష్ణ, గాయం శ్యాంసుందర్ రెడ్డి, రాధారపు భిక్షపతి విజయలక్ష్మి, ఇరుకుల భిక్షమయ్య, జాల సైదులు, ప్రజ్ఞాపురం సత్తి, సమద్, చంద్రశేఖర్, కమ్మలపల్లి మల్లేశం, వేముల సత్తయ్య, నరేందర్‌రెడ్డి, శశిధర్ రెడ్డి, శంకర్, సంపత్, వాసుదేవ్ పాల్గొన్నారు.



గంగమ్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

భూ భారతి అర్జీలను పరిష్కరించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

మునుగోడు: భూభారతి అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. గురువారం ఆమె మునుగోడు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి భూభారతి, ఇతర దరఖాస్తులను పరిశీలించారు. అలాగే మునుగోడులోని సర్వే నంబర్ 78లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ . ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ఈడబ్ల్యూడీసీకి అక్కడినుంచే ఫోన్ చేసి పాఠశాల నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని ఆదేశించారు. ఆమె వెంట చండూరు ఆర్‌డీఓ శ్రీదేవి, తహసీల్దార్ ఎస్.నరేష్, ఎంపీడీఓ యుగేంధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు కేటాయించిన స్థలం పరిశీలిస్తున్న కలెక్టర్

ఆర్థిక సహాయం అందజేత

మునుగోడు: కొరటికల్ గ్రామ పంచాయతీ పరిధిలోని జోళంవారిగూడెంకు చెందిన జోళం మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె అంత్యక్రియల నిమిత్తం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. ఆయన వెంట మందుల సాయిలు, గురుపాదం, శేఖర్ ఉన్నారు.

దేవీ శరన్నవరాత్రి వేడుకలు



దర్వేశిపురం ఆలయంలో కాత్యాయని దేవి అలంకరణలో అమ్మవారు



చిట్యాల : శ్రీకాత్యాయనీ దేవి అలంకరణలో..



నల్లగొండ : మైసమ్మ యూత్ ఆధ్వర్యంలో పూజలో పాల్గొన్న భక్తులు



మునుగోడు: కొంపల్లిలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



నల్లగొండ : తులసీనగర్ భవానీమాత ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం..

సంక్షిప్త సమాచారం

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

నల్లగొండ టౌన్: మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సుమారు ఐదు నెలల నుంచి బిల్లులు, వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నారని, వెంటనే వారి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవనంలో జరిగిన సీఐటీయూ సమావేశంలో ఆయన మాట్లాడారు.

సంఘ్ శతాబ్ది విజయదశమి ఉత్సవం

చిట్యాల: పట్టణంలో సంఘ్ శతాబ్ది విజయదశమి ఉత్సవాన్ని గురువారం ఆ సంఘం సభ్యులు నిర్వహించారు. సంఘ్ జిల్లా కార్యవాహ నక్క నాగరాజు రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు తేరటుపల్లి హన్మంతు, జిల్లా సేవా ప్రముఖ్ మన్నెం వెంకట్, ఖండ కార్యవాహ మర్రి హరీష్, ఖండ ధర్మ జాగరణ్ ప్రముఖ్ భానుక ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయ వార్షిక వేడుకలు

నల్లగొండ : కనగల్ మండలంలోని జి. యడవల్లి గ్రామంలో ముత్యాలమ్మ ఆలయ వార్షిక వేడుకలు ఘనంగా జరిగాయి. గడ్డం అనూప్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఊరేగింపుగా వీరగల్లును నెత్తిన పెట్టుకుని ఆలయానికి చేరుకున్నారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి వేడుకలకు హాజరై పూజలు నిర్వహించారు. కొరివి శంకర్, లింగయ్య, కరీం పాష, దొటి శ్రీనివాస్, సహదేవరెడ్డి, యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.

పత్తి చేల పరిశీలన

మర్రిగూడ: మండలంలో పలు గ్రామాల్లో పత్తి పంటకు సోకుతున్న ఆకుమాడు, ఎండు తెగుళ్ల నివారణపై వ్యవసాయ సహాయ సంచాలకులు బి.వేణుగోపాల్ రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఓ సాహస్, ఏఈఓ శ్రీలత పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

చిట్యాల: వెలిమినేడు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో సూర్యాపేట కంటి ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం నార్కట్‌పల్లి సీఐ కె.నాగరాజు.. చిట్యాల ఎస్ఐ ఎం.రవికుమార్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహగౌడ్, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగస్వామి, మాజీ ఉప సర్పంచ్ మహంకాళి మచ్చేందర్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అరెస్ట్ చేయడం సరికాదు

మునుగోడు: గ్రామ అభివృద్ధి పాదయాత్ర చేసేందుకు సిద్ధమైన తమను అరెస్ట్‌చేయడం సరికాదని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి అన్నారు. కల్వకుంట్ల గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని గురువారం పాదయాత్ర చేసేందుకు సిద్ధం కాగా .. పోలీసులు తమను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారని తెలిపారు. అరెస్టయిన వారిలో సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి పగిళ్ల మధు, మిర్యాల భరత్, నరేష్, ఆంజనేయులు, శివ, మహేష్, యాదయ్య తదితరులు ఉన్నారు.

27న కల్లుగీత కార్మిక సంఘం మహాసభ

కట్టంగూర్ : మండల కేంద్రంలో ఈ నెల 27న నిర్వహించే కల్లుగీత కార్మిక సంఘం మండల 4వ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రాచకొండ వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులతో కలిసి మహాసభ పోస్టర్‌లను ఆవిష్కరించి మాట్లాడారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల అంజయ్య, నకిరేకల్ మండల అధ్యక్షుడు గుడుగుంట్ల బుచ్చిరాములు, మండల అధ్యక్ష, కార్యదర్శులు మాద శ్రీను, దండెంపల్లి శ్రీను, పొడిచేటి వీరయ్య, గుండాల నాగయ్య, రాములు, సత్తయ్య పాల్గొన్నారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి

నల్లగొండ : పండిట్ దీన్‌దయాళ్ జయంతిని డెవలప్‌మెంట్ ఆఫ్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం గొల్లగూడలోని డ్వాబ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాళ్ విగ్రహానికి డ్వాబ్ సంస్థ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లయన్స్ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డ్వాబ్ సంస్థ ప్రధాన కార్యదర్శి పానుగోటి చొక్కారావు, డ్వాబ్ ఉపాధ్యక్షుడు దేవిరెడ్డి లింగారెడ్డి, ఎ.యాదగిరి, ప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ : బీజేపీ వ్యవస్థాపకుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని నల్లగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీరెల్లి చంద్రశేఖర్, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, పకీరు మోహన్‌రెడ్డి, పోతెపాక లింగస్వామి, కంకణాల నాగిరెడ్డి, కాలం విజయేందర్‌రెడ్డి, మిర్యాల వెంకటేశం, గడ్డం మహేష్, లకడారపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నల్లగొండ : భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని నల్లగొండ మండలంలోని వెలుగుపల్లిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాళ్ విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నల్లగొండ మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక లింగస్వామి, కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు బాకీ నరసింహ, సుర్కంటి వెంకట్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకన్న, పోతెపాక అంజమ్మ, దళిత మోర్చా మండల అధ్యక్షుడు పోతెపాక శంకర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు ఎస్.కె.సాధిక్, విజయ్, కిరణ్, సురేష్ పాల్గొన్నారు.

చండూరు : పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని గురువారం బీజేపీ చండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చండూరు మండలంలోని తాస్కానిగూడెం, గొల్లగూడెం గ్రామాల్లో బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి కాసాల జనార్దన్‌రెడ్డి, అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, నాయకులు యాదగిరి, నాగార్జున, అశోక్, వెంకన్న పాల్గొన్నారు.



నల్లగొండ : నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో..

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని మున్సిపాలిటీ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో చండూరు మున్సిపాలిటీలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బస్టాండ్ సమీపంలో మొక్కలు నాటారు.

చిట్యాల: మండలంలోని వనిపాకల, సుంకెనపల్లి గ్రామాల్లో బీజేపీ సిద్ధాంతకర్త పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని బీజేపీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. వనిపాకల గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు పీక వెంకన్న, సుంకెనపల్లి గ్రామంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు చెన్నోజు సాయికిరణ్‌చారిలు దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బూత్ అధ్యక్షులు పీక మహేష్, బాల్గురి వెంకటేష్‌గౌడ్, నాయకులు బాతరాజు ల్గొన్నారు.

నకిరేకల్ : తాటికల్ శివారులోని లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్ జనరల్ సెక్రటరీ పానుగోటి చొక్క రావు ఆధ్వర్యంలో గురువారం పండిట్ దీన్‌దయాళ్ జయంతి నిర్వహించారు. వృద్ధాశ్రమ ట్రస్ట్ చైర్మన్ ఎస్.రాంమోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దేవిరెడ్డి లింగారెడ్డి, ఎ.యాదగిరి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్, నవ్య క్లబ్ అధ్యక్షురాలు ఎస్.రమాదేవి, వ్యవస్థాపక అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

బీజేపీ నకిరేకల్ పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో వేర్వేరుగా పండిట్ దీన్‌దయాళ్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు బుడిగె సైదులు, గర్రె మురళీమోహన్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: వనిపాకలలో..



చండూరు : దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ : కనగల్ ఎక్స్ రోడ్‌లో దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెల్లి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు పర్సనబోయిన భిక్షం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పిండి పాపిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పులకరం భిక్షం, మండల ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న, పంతంగి సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాళ్ చిత్రపటానికి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పట్టిల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేంద్ర నాయక్, గ్యార యాదగిరి, రాకొండ ప్రదీప్‌రెడ్డి, నరసింహాచారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని గురువారం మండలకేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్ దీన్‌దయాళ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి పబ్బు వెంకటేశ్వర్లు, అయితగోని అనిత, రోశయ్య, నాగయ్య, విజయలక్ష్మి, పద్మ, అఖిల్, రమేష్ ఉన్నారు.

వైభవంగా బతుకమ్మ సంబరాలు



బతుకమ్మను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, గుమ్మల మోహన్‌రెడ్డి



బతుకమ్మకు పూజలు చేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ అధికారి, సిబ్బంది



దేవరకొండ రోడ్డులోని సూర్యవంశీ కాలనీలో బతుకమ్మలతో మహిళలు

నల్లగొండ: పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో గురువారం రాత్రి రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మహిళలను సన్మానించి ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, బీజేపీ నాయకుడు గోలి మధుసూదన్ రెడ్డి,, కొట్టం మధుసూదన్‌రెడ్డి, గుజ్జ జగన్మోహన్ రెడ్డి, అలుగుబెల్లి రాంరెడ్డి, గాదె సైదిరెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, మందడి సంధ్యారెడ్డి, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, మైల మురళీధర్ రెడ్డి, రామిడి శ్రావణి రెడ్డి, బొబ్బలి గణేష్ రెడ్డి, అరుణరెడ్డి, గుండ్రెడ్డి వెంకట్‌రెడ్డి, కంచర్లకుంట్ల వెంకట్‌రెడ్డి, స్వాతిరెడ్డి, జ్యోతిరెడ్డి, కేతిరెడ్డి కవితారెడ్డి, నామిరెడ్డి వెంకట్‌రెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గీతారెడ్డి, నాగమణి రెడ్డి, సరస్వతి రెడ్డి, దుబ్బ రూప పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతున్న మత్స్య శాఖ ఉద్యోగులు



బతుకమ్మ ఆడుతున్న షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉద్యోగులు, విద్యార్థులు



ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి